జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :140 పేజీలు 8 వెల : 5
శనివారం 14 మార్చి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489


2లో..

## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

అల్లూరు జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ

గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు.తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు.




2లో..

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

- నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి
- రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు
- చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం
- 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు
- ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం
- గ్యాస సరఫరాలో ఇబ్బందుఉల రాకుండా మంత్రుల పర్యవేక్షణ
- ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు చేస్తూ ఆమోదించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు.




## తొలి ఎఐ క్యాంపస్ కాలేజీగా బిట్స్ పిలాని

- మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ
- క్యాంపస్ నిర్మాణ ప్లాన్‌లపై చర్చ
- వేయికోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి

'నెక్ట్స్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి' అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు.



2లో..

## మూసీ ప్రక్షాళలను ఎప్పడూ వ్యతిరేకించలే

- ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
- మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం
- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- పదేపదే బిజెపిని విమర్శించడం అపండి

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు?

## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

- ఇక్కట్లు లేకుండా...బ్లాక్ మార్కెట్ జరక్కుండా చర్యలు
- పెట్రో డీలర్లతో సిఎస్ రామకృష్ణారావు సమీక్ష


2లో..

ఉదయం

# గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

హైదరాబాద్: రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్యాస్ కంపెనీలను సిఎం రామకృష్ణారావు ఆదేశించారు. రోజువారి సమీక్ష, బ్లాక్ మార్కెటింగ్ లేకుండా చర్యలు, డిస్ట్రిబ్యూటరీలు, ఎజెన్సీల దగ్గర పోలీస్ నిఘా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు, గ్యాస్ వినియోగదారులకు పంపిణీ, ప్రస్తుత పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సమీక్ష చేశారు. మావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా, నిల్వలు, రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1.29 కోట్ల గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉన్నాయని, ప్రస్తుత డిమాండ్ కు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లు కు డిమాండ్ మేరకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, శాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 810 డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు సకాలంలో డెలివరీ జరిగేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమయానికి సరఫరా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే



హైదరాబాద్: మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు.

అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

# నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మద్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి.

పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ స్జబెక్ట్‌లలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు. ం

# నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవం

**అల్లూరు జిల్లా గిరిజనలతో నేడు పవన్ భేటీ**

అమరావతి: మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు.తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు.

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం



అమరావతి: అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ÷ూజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు. మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంఎ÷-లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు, పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు.కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వైపు మళ్లుతున్నారని, దీనివల్ల విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న ప్రభుత్వ శాఖల పనితీరుపై నివేదికలు విడుదల చేస్తానని.. ఆ ఆధారంగా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రులకు దిశానిర్దేశంచేశారు.

# ఆవిష్కరణలు, పెట్టుబడులకు

**గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్: ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# భారతి బిల్డర్స్ సంస్థకు రూ. 4,74,17,729 కోట్ల భారీ జరిమానా

**చట్టవ్యతిరేక ప్రీ-లాంచ్ స్కీమ్ పేరుతో డబ్బు వసూలు**

**పలు నిబంధనలు ఉల్లంఘన కారణంగా డిఫాల్టర్ ప్రమోటర్‌గాప్రకటన**

**కొనుగోలుదారులకు 60 రోజుల్లో నగదు వాపసు చేయాలని ఆదేశాలు**

**ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రెరా అథారిటీ**

హైదరాబాద్:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి భారతీ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కఠిన చర్యలు తీసుకుంది. కొనుగోలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీ-లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుండి భారీ మొత్తంలో నిధులు వసూలు చేసిన ప్రమోటర్, 24 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు. కనీస చట్టబద్ధమైన అనుమతులు గానీ, రెరా రిజిస్ట్రేషన్ గానీ లేకుండానే నిధులు సేకరించడం మరియు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్రమంలో, ప్రాజెక్టు పూర్తి అయ్యే సూచనలు కనిపించని నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆ ప్రాజెక్టులో కొనసాగాల్సిన అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని తెలంగాణ రియల్ ఎస్టేట్ రూల్స్-2017 (రూల్ 15) ప్రకారం వడ్డీతో కలిపి 60 రోజుల్లో వాపసు చేయాలని ఆదేశించింది. ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వాములైన మరో శ్రీ భారతి అనే సంస్థను సైతం ప్రమోటర్లుగా పరిగణిస్తూ, ఈ సంస్థలన్నీ ఉమ్మడిగా ఈ నగదును చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ వ్యవహారంలో చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 'డిఫాల్టర్ ప్రమోటర్‌గా ప్రకటించడమే కాకుండా, రూ. 3,55,63,297 భారీ జరిమానాను కూడాద విధించింది. గతంలో ఇవే ఉల్లంఘనలకు సంబంధించి విధించిన రూ. 1,18,54,432 కోట్ల జరిమానాకు ఇది అదనమని పేర్కొంది.రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో 'ప్రీ-లాంచ్' ఆఫర్లు లేదా స్కీమ్‌లు చట్టం ప్రకారం పూర్తిగా నిషేధమని, అటువంటి పథకాల్లో పాల్గొనవద్దని కొనుగోలుదారులను తెలంగాణ రెరా హెచ్చరించింది. ఇటువంటి స్కీమ్‌ల ద్వారా రియల్ ఎస్టేట్ చట్టం ద్వారా లభించే కీలక రక్షణలను కొనుగోలుదారులు కోల్పోతారు. ముఖ్యంగా, రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టు నిర్మాణంలో అథారిటీ పర్యవేక్షణ ఉండదు. ఎ÷-లానింగ్ అథారిటీ వద్ద ప్రాజెక్టు విస్తీర్ణంలో 10? విస్తీర్ణాన్ని మార్టిగేజ్ (తనఖా) చేయడం ద్వారా లభించే నియంత్రణ రక్షణలు, మరియు రెరా రిజిస్టర్డ్ ప్రాజెక్టులకు వర్తించే 'ఎస్క్రో' ప్రత్యేక బ్యాంకు ఖాతా నిబంధనల వంటి ఆర్థిక భద్రతలను కూడా కొనుగోలుదారులు పొందలేరని పేర్కొన్నది. అందువల్ల, కొనుగోలుదారులు ఏదైనా లావాదేవీ చేసే ముందు, సదరు ప్రాజెక్టు యొక్క రిజిస్ట్రేషన్ ను అధికారిక పోర్టల్ లో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని అథారిటీ స్పష్టం చేసింది.

# తొలి ఎఐ క్యాంపస్ కాలేజీగా బిట్స్ పిలాని




అమరావతి: రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్‌గా ఉండబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతో పాటు వ్యవసాయం నుంచి వాతావరణం, ఆరోగ్య సంరక్షణ వంటి కోర్సులు సైతం ఇక్కడ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి లోకేశ్‌కు వారు వివరించారు. శుక్రవారం ఉండవల్లిలోని మంత్రి లోకేశ్ నివాసంలో ఆయనతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా బిట్స్ చేపట్టిన నిర్మాణ ప్లాన్లను లోకేశ్ పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా అమరావతి క్యాంపస్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారిని మంత్రి లోకేశ్ కోరారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ తదితర కోర్సులు అమరావతి క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా అమరావతి బిట్స్ పిలాని నిర్మాణాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ క్యాంపస్‌పై వచ్చే ఐదేళ్లలో రూ. 1000 కోట్ల పెట్టుబడి పెడతామని వారు ఈ సందర్భంగా వివరించారు. అలాగే సీఎం చంద్రబాబునాయుడు దార్శనికతకు అనుగుణంగా నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో ఈ క్యాంపస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ నిర్మాణంలో గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ వంటి పర్యావరణహిత విధానాలను పాటిస్తున్నామని తెలిపారు. బిట్స్ ప్రతినిధులు సిద్ధార్థ బెనర్జీ, ఎన్. చెన్నవీర్, బీఎస్ సహాని తదితరులు మంత్రి లోకేశ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.అనంతరం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణతో బిట్స్ పిలానీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమరావతి క్యాంపస్‌లో నిర్మించే భవనాల డిజైన్లను మంత్రి నారాయణకు వారు వివరించారు. రెండున్నరేళ్లలో మొదటి దశ అడ్మిషన్లకు సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా మంత్రికి బిట్స్ ప్రతినిధులు తెలిపారు. మందడం, వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన 70 ఎకరాల్లో బిట్స్ క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మూడు దశల్లో ఎ? క్యాంపస్‌గా బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ నిర్మాణం చేపట్టింది.

## పురాతన వారసత్వ చారిత్రక కట్టడాలు నిర్మాణం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



పురాతన వారసత్వ చారిత్రక కట్టడాలు పునః నిర్మాణం చేయడానికి ఏర్పడిన ఇంటెక్ సంస్థ ప్రతినిధులు నేడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాస గృహాన్ని సందర్శించి మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వామి వారి తో సహా మేనేజర్ ఈశ్వర చారి గారు కాబోయే మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ గారితో కలిసి ఆలయ నిర్మాణం ఏ విధంగా జరపాలో సూచనలు తీసుకున్నారు.శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాస గృహం పురాతన అనుభూతి భక్తుల్లో అలాగే ఉండేలా పురాతన వస్తువులతో మ్యూజియం ఏర్పాటు చేస్తూ నివాస గృహ నిర్మాణం చేయాలని సలహా పాటిస్తూ ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఇంటాక్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి సోదరులు దత్తాత్రేయ గారు, వీరంభట్లయ్య గారు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ప్రారంభించిన - నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్

**ఉదయం న్యూస్ / నంద్యాల జిల్లా ప్రతినిధి / మార్చి 13 :**



నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం పక్కన సలీం నగర్ వెళ్లే దారిలో నాలుగు నెలలుగా ఒక్క రూపాయికే ప్లేట్ పుల్కా,కర్రీ, పప్పు, ఒక్క రూపాయికే కలర్ రైస్,కర్రీ, 1రూపాయికే జొన్న రొట్టె, పప్పు నిరంతరాయంగా కొనసాగుతా ఉన్న నేపథ్యంలో ఈరోజు వినూత్నంగా కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం ప్రారంభించారు. నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్. ఎంతో మంది ప్రజలు నంద్యాల జిల్లా లోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకు తమపని కొరకు ఎంతోమంది వస్తూ ఉంటారు అలాంటి సమయంలో వారందరికీ కమ్మని రుచికరమైనటువంటి భోజనం అతి తక్కువ ధరలో అందించాలని అటువంటి సదుద్దేశంతో ఇప్పటికే పుల్కాలు,కలర్ రైస్ జొన్న రొట్టెలు అందిస్తున్న విషయం నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిన విషయమే ఈరోజు నుండి కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన భోజనం అందించాలని సంకల్పంతో ఒక్క రూపాయికే భోజనం ప్రారంభించారు. ఈ విషయాన్ని నంద్యాల నియోజకవర్గంలోకి తెలియజేయడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము.

ఈ కార్యక్రమాలన్ని సజావుగా ముందుకు వెళ్లడానికి నంద్యాల నియోజకవర్గ పెద్దలు,మా శ్రేయోభిలాషులు,స్నేహితులు,ప్రజలు అందరూ మాకు అన్ని వివరాలు మాకు సహకరిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్ .**

మార్చి 13 : నెడు 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

34 కేంద్రాల్లో పరీక్షలు..

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ (బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్



ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

144 సెక్షన్ అమలు..

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

## ప్రైమరీ విద్యార్థులకు ఉత్సాహంగా ఆటలు పోటీలు

**రాయచోటి, మార్చి 13: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబేపల్లె హై స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఉత్సాహంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచి బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు . ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన ఉందని ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు సులభతరంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని



తెలిపారు అనంతరం హైస్కూల్లో ప్రైమరీ విద్యార్థులకు ఆటలు, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. . గ్రామీణ విద్యార్థులకు విద్యార్థులకు రకరకాల ఆటల పోటీలు, క్విజ్ పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీశారు.ఈ కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమాల అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు.

పాఠశాలలో జరుగుతున్న వివిధ విద్యాభివృద్ధి కార్యక్రమాలు, బోధన విధానాలు, సదుపాయాలను చూసి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరేందుకు ఆసక్తి చూపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలను బడిబాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించినట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు మంజుల తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హేమ ప్రశాంతి, శంకరయ్య, విజయభాస్కర్, రవిశంకర్, దేవ ప్రసాద్ రెడ్డి, విజయసారధి రెడ్డి, ఉమాదేవి, జయరాం నాయక్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే మా ధ్యేయం.. అన్నదాతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పులివెందుల లో జరిగిన అన్నదాత సుఖీభవ శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' పథకంలో భాగంగా నేడు 3వ విడత కింద రూ.6,000/- లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం.సూపర్ సిక్స్ హామీ ప్రకారం ప్రతి ఏటా రూ.20,000/- ఆర్థిక సాయం అందిస్తూ, అన్నదాత కుటుంబాల్లో ఉగాది వెలుగులు నింపుతున్నాం. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మూడు విడతల్లో కలిపి మొత్తం రూ.8,985.41 కోట్లను విడుదల చేసి రైతులకు అండగా నిలిచాం. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో మా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుంది.

ఈ కార్యక్రమంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి అధికారులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న భాగవత సప్తాహం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్ కడప జిల్లా బి మఠం మండలం బ్రహ్మం సాగర్ శ్రీ శ్రీ శ్రీ అవధూత నారాయణరెడ్డి యోగింద్ర స్వాముల వారి 112 వ ఆరాధన సందర్భంగా ఈ నెల 8 నుంచి 14వరకు భాగవత సప్తహ పఠనం కొనసాగు తోంది శుక్రవారం 6 వ రోజు విజయ వంతంగా కొనసాగు తోంది శనివారం పూర్ణాహుతి తో పరి సమాప్తం కానున్నది కృష్ణం వందే జగరుద్దంఒం నమో భగవతే వాసుదేవాయ.. ఈ కార్యక్రమంలో రాయలసీమ భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి రఘురాం రెడ్డి, పల్లె రమణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, మురుకూటి చిన్న గురివిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎస్సార్ బలరామిరెడ్డి, శ్రీయపురెడ్డి శివన్నారాయణ రెడ్డి లతోపాటు పలువురు మహిళలు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఎనిమిదో తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే ఈ భాగవత సప్తాహం కార్యక్రమం మొత్తం బొమ్ము వీర గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈయన ఆధ్వర్యంలోనే ప్రతిరోజు సప్తాహంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం, రాత్రికి భోజనాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు ఏడు రోజులపాటు జరిగిన ఈ భాగవత సప్తాహం కార్యక్రమాన్ని వినేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి భాగవత సప్తాహం లో జరుగుతున్న ప్రతి అంశాన్ని విపులంగా విశదీకరించడంతో భక్తులు తనివి తీర ఆనందముతో విన్నారు.

## రచయితచరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ కు ఘన సన్మానం...

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



మైదుకూరుకు చెందిన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ను శుక్రవారం కడప న్యూ కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ హాల్ లో మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి జివి మనోజ్ కుమార్ లు ఘనంగా సత్కరించారు.మొల్ల మాంబ సప్త శతాబ్ది ఉత్సవాలలో భాగంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను వెనకబడిన తరగతుల ప్రభుత్వ సంక్షేమ శాఖ కార్యనిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.బొమ్మిశెట్టి ప్రసంగం అనంతరం ఆయనకు సాలువ కప్పి, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కలెక్టర్లు హరి ప్రసాద్, నాగరాజు,

జిల్లారెవెన్యూ అధికారివిశ్వేశ్వర నాయుడు, జిల్లా బిసి సంక్షేమాధికారి వెంకటసుబ్బయ్య, పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ అష్టావధాని లోకా జగన్నాథ శాస్త్రి, రంగస్థలం కళాకారుడు కడియంపాటి అరుణ్ ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త వంకధారా రఘునాథ్ గుప్తా, ప్రిన్సిపల్,ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, సిద్ధ మల్లేశ్వర ఆలయ అభివృద్ధి చైర్మన్ నాగ మల్లారెడ్డి, పుష్పగిరి గిరి ప్రదక్షణ తీర్థధర్మ సభ్యులు నిత్య పూజ శ్రీనివాసులు, బిసి సంక్షేమ శాఖ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజానగరం హైస్కూల్లో సరస్వతి పూజ సందర్భంగా కోలాటం......

**వివిధ సంస్కృతిక కార్యక్రమంలో సందడి చేసిన విద్యార్థిని విద్యార్థులు**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

మండల పరిధిలోని రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఆత్మీయ వేడుకలు సరస్వతి పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి అధ్యక్షతన కోలాటం గురువు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు. వివిధ పరిమళ పుష్పాలతో సరస్వతి దేవి విగ్రహాన్ని అందంగా చేసి అలంకరించారు.అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి, జానపద, పాటలతో ఆడుతూ పాడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టు అయింది .వీటివల్ల కండరాల బలాన్ని పెంచి, ఏకాగ్రతను పెంచుతాయి. కోలాటం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు.ఈ కార్యక్రమానికి తిలకరించడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులుపాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



రుద్రవరం మండలం లో 16వ తారీకు జరగనున్న 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమని ఎంఈఓ వెంకటస్వామి రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా ముందస్తుగా రుద్రవరం పోలీస్ స్టేషన్ లో 10వ తరగతి పరీక్ష పత్రాలను భద్రపరచినట్లు పేర్కొన్నారు. రుద్రవరం కు సంబంధించి శ్రీ కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాల అలాగే నరసాపురం సెయింట్ థామస్ మార్తోమా స్కూళ్లను 10వ తరగతి పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలలో సుమారు 432 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి తో పాటు వైద్య సేవలు అందించడం కోసం పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ వారి 144 సెక్షన్ అమలులో ఉంటు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులుపరీక్ష కంటే ముందుగానే పరీక్ష కేంద్రాల లో ఉండాలని ఎంఈఓ తెలిపారు.

## అర్జీలు ప్రాధాన్యత క్రమంలో త్వరగతిన పరిష్కరిస్తాము:

**మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**

**కడప బ్యూరో మైదుకూరు ఉదయం ప్రతినిధి**




ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు సూచించారు. ఈ రోజు మైదుకూరులో ఎమ్మెల్యే గారు తన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన పలు సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే గారు స్వీకరించారు. దరఖాస్తులు సమర్పించే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలతో పాటు అర్జీలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలు, పింఛన్లు, గృహ నిర్మాణం (హౌసింగ్), విద్యుత్ సమస్యలు తదితర అంశాలపై ప్రజల నుంచి అర్జీలు అందాయి.ఈ సమస్యలపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీని ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు తెలిపారు.

## శ్రామిక మహిళా సంఘంమండలకమిటి ఏర్పాటు

**కమిటీని ప్రకటించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్**




**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారి మఠం మండల శ్రామిక మహిళా సంఘం కమిటీని 32 మందితో ఎన్నుకున్నట్లు వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ తెలిపారు,గురువారం బ్రహ్మంగారిమఠం లోని సుందరయ్య భవన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సానా గోవిందస్వామి తో కలిసి వారు మాట్లాడుతూ మండల వ్యవసాయ కార్మిక సంఘం శ్రామిక మహిళా సంఘాన్ని 19 గ్రామాలనుండి

32 మందితో ఏర్పాటు చేసినట్లువారు తెలిపారు, సంఘం అధ్యక్షురాలిగ చిన్నక్క కార్యదర్శిగ దాసరి సుబ్బమ్మ, ఉపాధ్యక్షురాల్లుగబాడభాగ్నిరమణమ్మప్రమీలమ్మ, భాగ్యమ్మ,కుల్లాయమ్మ గోవిందమ్మ. సహాయ కార్యదర్శులుగ భారతి ఓబులమ్మ.మంజుల.లావణ్య.వరిజానమ్మ కమిటీ సభ్యులుగ సుబ్బమ్మ, శివకుమారి ప్రశాంతి, కళావతి అనూష, వేలాంగణి విజయ్ కుమారి రాజేశ్వరి, శకుంతల ఝాన్సీ.వరమ్మ.బుజ్జి భవాని.జయమ్మ శ్యామల.లక్ష్మీదేవి రమణమ్మ.జ్ఞానమ్మ కుల్లాయమ్మ,పోలమ్మ శివకుమారి లను ఎన్నుకున్నారు

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కోవొత్తులతో నివాళులు

**ఉదయం న్యూస్**




ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడిని ఖండిస్తూ, పాఠశాల జరుగుతుండగా 160 మంది బాలికలు ఇజ్రాయిల్ అమెరికా దాడిలో మరణించిన వారికి నివాళిగా, యుద్ధం ఆపాలని నినదిస్తూ ఆళ్లగడ్డ మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు నిర్వహించారని ఎఫ్ఎస్ఐ మండల కార్యదర్శి లతీఫ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధం వద్దు ప్రపంచం శాంతి కావాలని, మానవ మనుగడ అభివృద్ధి కావాలని వారన్నారు,యుద్ధలా వల్లన ఆర్థిక సంక్షభం, ప్రాణ నష్టాలు తప్పా ప్రజా సంక్షేమం ఉండదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుకులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి వినతి పత్రం అందజేసిన నంద్యాల జిల్లా రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

**నంద్యాల, మార్చి 13:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం నాడు స్థానిక నంద్యాల క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకముగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సుమారు 2,000 కు పైగా కుటుంబాలు ప్రత్యక్షంగా టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయిని . ఏడాది పొడవునా ఉండే పని కంటే, రంజాన్ మరియు ఉగాది వంటి పండుగల సమయంలోనే టైలర్లకు చేతినిండా పని దొరుకుతుందని . ఈ ఆదాయమే అనేక కుటుంబాలకు ఏడాది పొడవునా జీవనాధారం అని . రెండవ శనివారం లేదా ఇతర రోజుల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తే, మిషన్లు ఆగడం వల్ల పనులు సకాలంలో పూర్తికాక టైలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని . కావున, టైలర్ల జీవనోపాధిని పరిగణనలోకి తీసుకుని, విద్యుత్ శాఖ ద్వారా చేపట్టే నిర్వహణ పనులను వచ్చే వారానికి వాయిదా వేసేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రి ఫరూక్ గారిని వినతి పత్రంలో కోరారు . ఈ విన్నపంపై మంత్రి ఫరూక్ గారు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రాయలసీమ టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శేఖర్ (ప్రభు టైలర్స్), 11 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి అఫ్జల్ బాషా , టౌన్ అధ్యక్షులు కె. మగ్దుల్ బాషా (వీనస్ టైలర్స్) మరియు గౌరవ సలహాదారుడు జమాల్ బాషా, అసోసియేషన్ సభ్యులు మహబూబ్ బాషా, సురేష్, రవి, ప్రసాద్, అబ్దుల్లా ఆనంద్ , అల్లా ప్రకాష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# బద్వేల్ టిడిపి ఇన్చార్జి ఇక లాంఛనమే.

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి టిడిపి ఇన్చార్జి ఖాయం?**

**ఇంచార్జ్ పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు నిర్ణయం**

**బద్వేలు మాజీ మంత్రి దివంగత వీరారెడ్డి కుటుంబం నుంచి పగ్గాలు పోయినట్లే ?**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ఇక లాంచనమే అని చెప్పాలి సూర్యనారాయణ రెడ్డికి బద్వేల్ టిడిపి పగ్గాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం జరిగింది ఇప్పటి బద్వేలు టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీని నడిపించడంలో చాలావరకు విఫలమయ్యారని అధిష్టానం గుర్తించింది తాజాగా గత శనివారం జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి కడప జిల్లా నుండి అందరూ ఎమ్మెల్యేలు పార్టీ ఇన్చార్జిలు హాజరయ్యారు కానీ బద్వేల్ నుంచి విజయమ్మ రితీష్ రెడ్డిలు హాజరు కాలేదు కారణం వారికి పిలుపు లేకపోవడమే సమావేశం జరుగుతున్న విషయం కూడా వారికి తెలియలేదు విజయమ్మ ఆమె తండ్రి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి మృతి చెందిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేకపోయింది ఒకప్పుడు బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది వీరారెడ్డి మృతి చెందిన తర్వాత ఆ వైభవం లేకుండా పోయింది 2009 నుంచి బద్వేలు అసెంబ్లీ రిజర్వ్ అయింది రిజర్వ్ అయిన తర్వాత తాజాగా 2024 ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ ఓడిపోతూనే వస్తుంది 2024 ఎన్నికల్లో మాజీ ఇరిగేషన్ అధికారి రోశన్న బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఆయనకు పూర్తి మద్దతు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది 2024 ఎన్నికల్లో కూటమి హవ రాష్ట్రమంతా వీచిన బద్వేల్ లో మాత్రం వైసీపీ



అభ్యర్థి విజయం సాధించారు కడప జిల్లాలో వైసిపి పాగా వేయకుండా చూడాలని ముఖ్యమంత్రి గట్టిగా నిర్ణయించారు అందులో భాగంగా బద్వేల్ లో టిడిపి ఇంచార్జ్ మార్పు కోసం ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలిసింది బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ ప్రస్తుత డీసీసీబీ చైర్మన్మంచూరు సూర్య నారాయణ రెడ్డి ని బద్వేలు

తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం శనివారం జరిగిన కడప జిల్లా పార్టీ ఎమ్మెల్యేల వద్ద బద్వేలు నియోజకవర్గ విషయంపై ప్రత్యేకంగా మాట్లాడినట్లు సమాచారం క ఇది ఇలా ఉండగా సూర్యనారాయణ రెడ్డికి డీసీసీబీ చైర్మన్ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ రెడ్డి ప్రమేయం ఏమాత్రం లేదని పార్టీలోని వారు చెపుతుంటారు ప్రస్తుతం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి పార్టీ నడిపించడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి అంతేకాక వైసీపీలోని చాలామందితో ఆయనకు మంచి సంబంధం ఉన్నట్లు అధిష్టానానికి లెక్కలేనన్ని ఫిర్యాదులు అందాయి ఇది కూడా మైనస్ గా మారింది నియోజకవర్గంలోని గ్రూపులు కట్టడి చేయడంలో రితీష్ రెడ్డి విఫలమైనట్లు పార్టీ అధిష్టానం గుర్తించింది అందుకే శనివారం జరిగిన సమావేశానికి విజయమ్మ రెడ్డిలకు రాలేదు.

## శుక్రవారంనుంచి వెహికల్ రిజిస్ట్రేషన్‌లకు కొత్త విధానం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయంన్యూస్**




వాహనాల పర్మనెంట్ రిజిస్ట్రేషన్ విషయంలో శుక్రవారంనుంచి కొత్త విధానం అమలులోకి రానుంది. ఇకపై రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరగనుందిశుక్రవారం నుంచి ఫిజికల్ పేపర్లు తీసుకోబోమని రవాణాశాఖ స్పష్టం చేసింది.

తాత్కాలిక రిజిస్ట్రేషన్ అయిన 7 రోజుల్లోగా డీలర్లు వెహికల్ ఓనర్, ఫైనాన్షియర్ సంతకాలతో ఫామ్20, ఇతర పత్రాలు ఆన్‌లైన్‌లో సమర్పించాలని పేర్కొంది. రెండు పని దినాల్లో వాటిని ఆమోదించాలని అధికారులను ఆదేశించింది.

నకిలీ పత్రాలు సమర్పిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ హెచ్చరించింది.

## గ్యాస్ కొరత: కట్టెల ధరలు రెట్టింపు హోటళ్లు మూత.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్ నగరంలో గ్యాస్ కొరత తీవ్రమైంది. మూడు రోజుల కిందట క్వింటాల్ రూ.1200 ఉన్న కట్టెల ధర ఇప్పుడు రెట్టింపు అయింది. పెళ్లిళ్ల సీజన్, సిలిండర్ల సరఫరా తగ్గడంతో హాస్టళ్లు, రెస్టారెంట్లు టన్నుల కొద్దీ కట్టెలను కొనుగోలు చేస్తున్నాయి. డిమాండ్ పెరగడంతో భువనగిరి, ఆలేరు నుంచి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున కట్టెలు చేరుకుంటున్నాయి. గ్యాస్ అందుబాటులో లేక కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. వినియోగదారులు తెల్లవారుజాము నుంచే కట్టెల మండీల వద్ద బారులు తీరుతున్నారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఒక నెల ముందు బుక్ చేసుకోవాలని వినియోగదారులు వాపోతున్నారు.

# విద్యార్థులకు తరగతి గదిలో ఫ్యాన్లు త్రాగునీరు సరఫరా అందించాలి. మండల విద్యాధికారులను ప్రశ్నిస్తున్న బిజెపి నాయకుడు గురువు రాజారావు దేశాయ్

**నందవరం(ఉదయం న్యూస్)**

మండల కేంద్రములోని బిజెపి కార్యలయంలో విలేకరుల సమావేశంలో గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు మండిపోతున్నటువంటి పరిస్తితులలో ప్రభుత్వ మరియు ముక్యంగా ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులకు కనీసం వేడిని తగ్గించడానికి మంచి సీలింగ్ ఫ్యాన్లు కూడా లేని పరిస్తితి, ఉంది ఉదయం తొమ్మిదిగంటలకే విపరీతమయిన ఎండలు ఉన్నందున విద్యార్థులకు పుష్కలంగా త్రాగునీటి వసతి మరియు తరగతి గదులు చల్లబడటానికి తగిన ఏర్పాట్లను చేయడానికి అన్ని పాఠశాలకు కచ్చితమైన నిర్ధిష్టమైన ఆదేశాలను తక్షణమే జారీచేయాలని విద్యాధికారులను కోరారు. ఇలాంటి పరిస్తితులలో విద్యార్థులకు ఏదయినా అసౌకర్యం కలిగినా అలాగే విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బతినే పరిస్తితులు వస్తే దానికి సంబంధించిన విద్యాధికారులే పూర్తిబాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యజమాన్యం మీద ఎంతో నమ్మకంతో అలాగే తాము కష్టపడి చెమటోడ్చి సంపాదించిన డబ్బులతో వేలకు వేలు డబ్బులు పాఠశాల ఫీజులరూపంలో కడుతూ తమపిల్లలను పాఠశాలలకు పంపుసున్నారని అలాంటపుడు పిల్లలు



పాఠశాలలో ఉన్నంతవరకు వారి యెక్క పూర్తి బాధ్యత పాఠశాల యజమాన్యాలదే అని గుర్తు చేశారు. తీవ్రమైన యెండల వలన నియోజకవర్గంలో ఒక్క విద్యార్థికి కూడా ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదురైతే మాత్రం ఎవరిని వదిలే పరిస్తితి ఉండదని బాద్యులైనటువంటి వారిమీద శాఖాపరమైన మరియు చట్టపరంగా చర్యలు తీసుకొవడానికి పై అదికారులకు కూడా ఫిర్యాదు చెయ్యవలసి వస్తుందని తెలియచేశారు

# హైడ్రో పవర్ ప్రాజెక్టు జీఓలు 2,13,51 రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.

**ఉద్యోగ ఉపాధ్యాయ నూరు శాతం స్పెషల్ డిఎస్సీ ఇవ్వాలి ఆదివాసీ గిరిజన సంఘం**

**(అరకులోయ ఉదయంన్యూస్ )**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాడేరు వస్తున్న నేపథ్యంలో ఆదివాసులకు జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీవో 2,13,51 రద్దు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ నియామక 100% రిజర్వేషన్ పై ఎగ్జిక్యూటివ్ జారీ చేసి ఆదివాసులకు నియామకాలు చేపట్టాలని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ అరకులోయ గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలాదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి, అరకువేలి, చింతపల్లి, జి కె వీధి, కొయ్యూరు మండలాల పరిధిలో గుజ్జెలి, చిట్టంవలస, పెదకోట, ఎర్రవరం, సీలేరు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 6100 మెగావాట్ల కరెంటు ఉత్పత్తి సామర్థ్యంతో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నవయుగ, అదాని ,శిరిడి సాయి ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్, మెగా బడా కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసుల హక్కులు చట్టాలు ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రభుత్వం




అప్పగించిందని హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే 25 పంచాయితీలు 250 గ్రాములు సుమారు 60 వేల మంది ఆదివాసులు వేల ఎకరాల జిరాయితి అటవీ భూములు కాఫీ తోటలు వన్యప్రాణులు జల సమాధి అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్లు 2,13,51 తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసి ఉత్తర్వులు జారీ చేయాలని మెగా డీఎస్సీలో ఆదివాసీ ప్రాంతాల్లో 100% ఉపాధ్యాయ పోస్టులకు గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని నేటికీ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయకపోవడం వల్ల మెగా డీఎస్సీలో సుమారు 4500 ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులు కోల్పోయారని ఒక్క అల్లూరి జిల్లాలోనే 92 శాతం పాధ్యాయ పోస్టులు నాన్ లోకల్ తోనే భర్తీ చేశారని 2026 డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నా నేపథ్యంలో టెట్ పరీక్షలు కూడా జరిగాయని కానీ నూరు శాతం రిజర్వేషన్ ఉత్తర్వులు జారీ కాకపోవడం వల్ల ఆదివాసుల్లో

తీవ్ర నిరసన నిస్పృహ పెరిగిందని 2026 డీఎస్సీలో ఆదివాసీ యువతకు న్యాయం చేయాలనీ ప్రభుత్వం 100% రిజర్వేషన్ అమలుకు తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని, అప్పటి వరకు 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను జనరల్ డిఎస్సీలో విలీనం చేయవద్దని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పాడేరు వంట్లమామిడి వచ్చే ముందే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జారీ చేసిన జీవోలు 2,13,51 రద్దు చేయాలని ఆదివాసులకు ఉద్యోగ ఉపాధ్యాయ నూరు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదివాసీ ప్రత్యక డిఎస్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి జి బుజ్జిబాబు మండల ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి బురిడీ దశరథ్, పాల్గొన్నారు.

## నిషేధిత భూములు:సాంకేతిక సమస్యలు!

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22-ఎ కింద నిషేధిత భూముల జాబితా మరోసారి ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.. సరైన కారణాలు లేదా తగిన ధ్రువీకరణ లేకుండా భూములు నిషేధిత జాబితాలో కొనసాగుతున్నాయని భూ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2025 ఆగస్టు నెలలో తెలంగాణ హైకోర్టు పలు పిటిషన్లను విచారిస్తూ ప్రభుత్వం మొత్తం 22-ఎ నిషేధిత భూముల జాబితాను సమగ్రంగా సమీక్షించాలని ఆదేశించింది. భూమిని నిషేధిత జాబితాలో చేర్చేటప్పుడు తెలంగాణ రిజిస్ట్రేషన్ నియమాలు 2016లోని రూల్స్ 238 నుండి 241 వరకు కచ్చితంగా పాటించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నం.98 తేదీ 23 ఆగస్టు 2025 ద్వారా ఒక మూడు సభ్యుల ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.. ఈ కమిటీలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధ్యక్షుడిగా, ఒక రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జితో పాటు సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ భూ రికార్డులను పరిశీలించి ప్రజల అభ్యంతరాలను స్వీకరించి నిషేధిత జాబితాలోని భూములను ధ్రువీకరించడం, తొలగించడం లేదా సవరించడం చేయడానికి అధికారం కలిగి ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా జిల్లా అధికారుల ద్వారా అందిన వివరాల ఆధారంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ పోర్టల్‌లో 2025 డిసెంబర్ 3 ప్రాంతంలో నిషేధిత భూముల జాబితా మళ్లీ అప్‌లోడ్ చేయబడింది. అయితే కొన్ని ప్రాంతాలలో పాత జాబితానే యథాతథంగా మెకానికల్‌గా అప్‌లోడ్ చేయబడినట్లు పౌరులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ఫ్రీడం ఫైటర్ల కుటుంబాలు, ఎక్స్-సర్వీస్‌మెన్, పాత పట్టాదారులు తమ భూములు దశాబ్దాలుగా సాగులో ఉండి పట్టాదార్ పాస్‌బుక్స్ ఉన్నప్పటికీ నిషేధిత జాబితాలో కొనసాగుతున్నాయని వాపోతున్నారు..



# పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి**

**కౌతాళం ఉదయం న్యూస్ ::**

మండల కేంద్రంలో 16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కౌతాళం మండల విద్యాశాఖ అధికారి శోభారాణి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. ఈరేష్ మండల కార్యదర్శి సాయి వర్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షల సమయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం కల్పించాలి అలాగే పరీక్షా గదుల్లో విద్యార్థులకు సరిపడా వెలుతురు ఉండాలని, ఫ్యాన్లు తిరిగేలా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం పరీక్షా సమయాలకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపాలి వారు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పించలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిమేష్ నాయకులు రాము తేజు పాల్గొన్నారు. స్పందించిన మండల విద్యాశాఖ అధికారికౌతాళం మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష గదులలో ఫ్యాన్లు లైట్ల తో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మరియు పరీక్ష కేంద్రాలలో ప్రథమ చికిత్సల కొరకు సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా దండా కేశవ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణానికి చెందిన దండా కేశవ ను భారతీయ జనతా పార్టీ వైయస్సార్ కడప జిల్లా ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించినందుకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పుటిక వెంకటరమణ నా నియమాకాని కి సహరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు అనంతరం దండా కేశవ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినందుకు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్.

**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి**




బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి వద్ద నరసింహ రెడ్డి కి చెందిన అరటి పంట అగ్నికి ఆహుతి అయి తోట కాలిపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. తోట్లపల్లి వద్ద అగ్నికి ఆహుతి అయిన అరటి తోటను సిపిఎం నాయకులు పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... బ్రహ్మంగారి మఠం తోట్లపల్లి వద్ద నరసింహారెడ్డి అనే రైతు నాలుగునర్రా ఎకరాలు అరటి తోట సాగుచేసుకుంటూ ఉండగా పంట చేతికి వచ్చే సమయానికి పంట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి కావడంతో కావడంతో రైతు ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని వారు తెలిపారు. అప్పు చేసి పంట పండిస్తే పంట చేతికి వచ్చే సమయంలో ఇలా జరగడం దురదృష్టకరం అని వారు అన్నారు. నష్టపోయిన రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అరటి తోట ప్రమాదవశాత్తు కాలిపోతే అగ్రికల్చర్ అధికారులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ వెళ్ళి పంటను పరిశీలించి రైతుకు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూ ఉంటే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. మండల అధికారులు తక్షణం స్పందించి కాలిపోయిన పంటను పరిశీలించి రైతును ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరటి తోట రైతు నరసింహారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎర్రంపల్లి అజయ్, చక్రవర్తి బాలయ్య లు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు....




నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల చిత్రపటానికి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి గారు పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఆతుకూరి మొల్లమాంబ (కవయిత్రి మొల్ల) 16వ శతాబ్దంలో కడప జిల్లా గోపవరం గ్రామం నందు సామాన్య కుటుంబంలో జన్మించింది. మొదటి మహిళా కవయిత్రిగా స్వతంత్ర రచనలకు మార్గం వేసింది. కవయిత్రి మొల్లగారు తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' అతి సులువైన పదాలతో అందరికీ అర్థమగురీతిలో తెలుగులో రాసి ముద్దులయ్యేలా చేసింది. ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిందిఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి గారితో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, ఆర్ ఎస్ ఐ లు ఉమామహేశ్వర్ రెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి ,శ్రీనివాసులు జిల్లా పోలీస్ పరిపాలన విభాగం అధికారులు కృష్ణారెడ్డి,ఖాదర్ వలీ,మరియు సిబ్బంది. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



# మహిమాన్వితుడు, మహాయోగి పుంగవుడు ....

## శ్రీశ్రీశ్రీ అవధూత యోగీంద్ర నారాయణరెడ్డి స్వాములవారి 112వ ఆరాధన మహోత్సవములు

### విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న దేవాలయం

### భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు ,చలువ పందిళ్లు

### జెండా మేరవని కి సిద్ధమవుతున్న కొత్త ఓబుల్ రాజు పల్లె వాసులు

### ఆదివారం నుండి ఉత్సవాలు ప్రారంభం





**కడప బ్యూరో (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

భూత, భవిష్యత్, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధి నిష్ట వహించిన బ్రహ్మంగారి మఠానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర జలాశయం క్రింద భాగంలో వెలసిన మహిమాన్వితుడు, మహాయోగి పుంగవుడు శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాములవారి 112వ ఆరాధన మహోత్సవములు ఆదివారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఈ ఉత్సవాల కోసం దేవాలయ ప్రాంగణం విద్యుత్ కాంతులతో అలరారుతోంది. అలాగే ఉత్సవాలలో మొదటి రోజైనా ఆదివారం నాడు జెండా మెరవని కార్యక్రమం కోసం ఓబుల రాజు పల్లె వాసులు సిద్ధమవుతున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా రాయలసీమ నలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేది కోసం చలువ పందిళ్లతో పాటు, అన్ని రకాల ఏర్పాట్లను నిర్వాహకులు సిద్ధం చేశారు.

**శ్రీశ్రీశ్రీ అవధూత యోగేంద్ర స్వాముల వారి చరిత్ర విపులంగా...**

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లె జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పరిసర ప్రదేశములన్నియు యోగి పుంగవులకునూ , భక్తాగ్రేసులకునూ, నివాసయోగ్యమై ప్రసిద్ధిగాంచియున్నది అనటంలో సందేహం లేదు. అటువంటి మహనీయులలో శ్రీశ్రీ శ్రీ అవధూత యోగేంద్ర నారాయణరెడ్డి స్వాముల వారు ఒకరు అని చెప్పక తప్పదు. స్వామివారి జన్మస్థానం కడప జిల్లా వీరపునాయుని పల్లె మండలంలోని మిట్టపల్లె గంగిరెడ్డి పల్లె. ఈ మహాయోగి పుంగవుడు బాల్యమునందే ప్రాపంచిక విషయాలను వదిలిపెట్టి వాటి నుండి వేరై అద్వైత దృష్టితో తన మహత్యములను తెలుపుచూ, తనను ఆశ్రయించిన భక్తులకు జ్ఞానోపదేశం వొసంగి వారిని పునీతులుగా కావించుచూ, అనేక గ్రామములు సంచారము చేయుచున్నారు. స్వామివారు ఎక్కువగా కర్నూలు జిల్లా ఎందే సంచారం చేయుచూ అక్కడ అనేక మందికి జ్ఞానోపదేశం వొనర్చి ఉండుట వల్ల స్వామివారిని కర్నూలు నారాయణరెడ్డి స్వామి అని కూడా పిలుస్తూ ఉండేవారు అని పెద్దలు తెలుపుతున్నారు. అటువంటి మహాయోగి పుంగవుడు కడప జిల్లాలో ప్రవేశించి యోగి పుంగవులకు స్థానం ఇదేనని తలంచిన స్వామి వారు శ్రీ ఆనంద నామ సంవత్సరం పాల్గొన బహుళ పక్షమున కందిమల్లాయపల్లె గ్రామమునకు దక్షిణ దిశన సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండే ఓబుల రాజు పల్లె గ్రామమునకు వచ్చినట్లు పెద్దలు తెలుపుతున్నారు. అప్పటి గ్రామాధికారి రాజయోగినగు కీర్తి కాయులైన శ్రీ బొమ్ము వీరారెడ్డి ,ఆయన భార్య లక్ష్మాంబ దంపతుల ఆతిథ్యము స్వీకరించి కొంత కాలము అక్కడే ఆశ్రయం పొందినారని తెలుస్తోంది.శ్రీ నారాయణరెడ్డి స్వామి వారి దగ్గరికి అనేకమంది భక్తులు, ప్రజలు వచ్చి వారి వారి గ్రామాలకు రావలెనని ప్రార్థించగా, వారికి తగిన సమాధానం చెప్పిన స్వాములవారు ఓబుల రాజు పల్లెలోనే సమాధి నిష్ట వహించగలచి శ్రీ ఆనంద నామ సంవత్సరం పాల్గొన బహుళ ద్వాదశి శు క్రవారం నాడు భౌతిక దేహం చాలించి మహాసమాధి పొందారు. ఆనాటి నుండి నేటి వరకు బొమ్ము వీరారెడ్డి జీవించి ఉన్నంతవరకు వారును ఆ తరువాత వారి కుమారులైన బొమ్ము పెద్ద వీరారెడ్డి, బొమ్ము రామారెడ్డి, బొమ్ము పోల్ రెడ్డి గారు, వారి తదనంతరం వారి కుమారులైన వారు ప్రస్తుతం శ్రీ అవధూత యోగేంద్ర నారాయణ రెడ్డి స్వాముల వారి ఆరాధన ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

**అవధూత యోగీంద్ర నారాయణ రెడ్డి స్వాముల వారు చూపిన మహిమలు:**

శ్రీశ్రీశ్రీ అవధూత యోగీంద్ర నారాయణుడి స్వాముల వారు కడప జిల్లాకు రావాలని అనుకున్నప్పుడు, స్వామి వారు రైలులో ప్రయాణించేటప్పుడు, రైలు తనిఖీ అధికారులు శ్రీ స్వామి వారిని కూడా టిక్కెట్టు అడిగినారని, అయితే స్వామి నుండి సమాధానం లేదని, కావున తర్వాత స్టేషన్లో రైలు నుండి స్వామివారిని అధికారులు దించి వేశారన్నారు. స్వామివారు ఆ సందర్భంలో ఆయన ధోరణిలో" టిక్కెట్లు లేకుంటే బిక్కెట్టే కదరా" అని అనుకుంటూ రైలు దిగి దగ్గరలో ఉన్న చెట్టు నీడన విశ్రాంతి తీసుకున్నారన్నారు. అంతే రైలు కదలక అలాగే నిలిచిపోయినది. ప్రయాణికులలో కొందరు పెద్దలు వీరు మహాయోగి పుంగవులని రైలు నుంచి దించినారు. కాబట్టే రైలు కదలలేదు అని అందరూ కలసి స్వామి వారిని వేడుకుని తిరిగి రైలు ఎక్కమని వేడుకొన్నారు. అందుకు స్వామి వారు సమ్మతించి రైలు ఎక్కగా వెంటనే రైలు కదిలిందని ఇటువంటి మహత్యాలు అనేకం జరిగి ఉన్నవని ఇవి కేవలం మచ్చుకు మాత్రమే అన్నారు. అయితే శ్రీ నారాయణరెడ్డి స్వాముల వారు సమాధి అయిన ఆలయం బ్రహ్మం సాగర్ లో మునిగిపోయిన విషయం భక్తులందరికీ తెలిసినదే. కాబట్టి వారి ఆలయమును బ్రహ్మం సాగర్ ఎడమ కాలు వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా అత్యాధునికంగా నిర్మించబడి ఉన్నది. స్వామివారిని తలుచుకున్న ఆయన సన్నిధానానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనుకున్న అన్ని కార్యక్రమాలు,పనులు బాగా నెరవేరుతాయి అనేటువంటి నానుడి ఈ ప్రాంత ప్రజలలో బాగా నమ్మకం ఉన్నది. అందుకే బ్రహ్మం సాగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ అవధూత నారాయణరెడ్డి స్వాముల వారి ఉత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాలకు కడప జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తుంటారు.

**స్వామివారి ఆరాధన మహోత్సవాలు:**

మహిమాన్వితుడు యోగి పొంగవుడైన శ్రీశ్రీశ్రీ అవధూత యోగీంద్ర నారాయణరెడ్డి స్వాముల వారి 112వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా 15వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, శ్రీ స్వాముల వారికి ప్రత్యేక అభిషేకములు, 9 గంటలకు సత్యనారాయణ స్వాముల వారి వ్రతము, 11 గంటలకు హోమము, సాయంత్రం నాలుగు గంటల నుండి బ్రహ్మనీ సేవా సమితి కడప వారిచే కరుణ గమన, ప్రొద్దుటూరు వారిచే, శ్రీ కౌసల్య సుప్రజ రామ ఆర్టిపి వారిచే, అలాగే పోరుమామిళ్ల, మైదుకూరు, బ్రహ్మంగారిమఠం వారిచే కోలాటం భజన బృందములు ఏర్పాటు చేయడమైనది. రాత్రి 8 గంటలకు వీరబ్రహ్మేంద్ర నగర్ రామాలయం నుండి మరియు కొత్త ఓబుల రాజు పల్లె రామాలయం నుండి జెండా మెరవని శ్రీ నారాయణ స్వామి వారి సన్నిధానంలకు బయలుదేరుతుంది. అలాగే రాత్రి 10 గంటల నుండి ప్రవీణ హరికథ భారతి, హరికథ చూడామణి, అనర్గల కంఠామృత నాట్య మయూరి, శ్రీమతి మందుల భాగవతారిని చే హరికథా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. 16వ తేదీ సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి శ్రీశ్రీశ్రీ అవధూత యోగీంద్ర నారాయణరెడ్డి స్వాముల వారి గజవాహనోత్సవం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి మహా నివేదన సమర్పిస్తారు. రెండు రోజులపాటు జరిగే స్వామి వారి ఆరాధన ఉత్సవాలలో ప్రతిరోజు నాదస్వరం మరియు బ్యాండ్ బృందములు వాయించుటకుగాను మున్నెల్లి ,బాకరాపేట ,గుడిపాడు, పెద్ద చియ్యపాడు, కలసపాడు నరవ, భీమ లింగాయ పల్లె, మరియు కంభం వారి బ్యాండ్ బృందములు మరియు నాదస్వరములు స్వామివారి సేవలో పాల్గొని వాయించడం ప్రతి ఏడాది జరుగుతూ ఉంటుంది. ఉత్సవాలకు వచ్చే భక్తాదుల కోసం మైదుకూరు బద్వేలు డిపోల నుండి ఏపీఎస్ఆర్టీసీ వారు బ్రహ్మంగారి మఠం నుండి శ్రీ నారాయణ రెడ్డి స్వాముల వారి మఠం వరకు బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తాదుల కోసం ఆదివారం సోమవారం రెండు రోజులపాటు ఉదయం నుండి రాత్రి వరకు నిత్య అన్నదానం సౌకర్యం నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున ఈ ఆరాధన ఉత్సవాలలో ప్రజలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిశ్చితార్థపు వేడుకల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మండలం తిరువెంగళపురం గ్రామంలో శుక్రవారం పులిచెర్ల వెంకట సుబ్బయ్య కుమార్తె నిచ్చితార్థం ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాశ్రీశ్రీ రాజశేఖర్ ,అరవ శ్రీనివాసుల రెడ్డి,ఓబులరెడ్డి రమణ రెడ్డి,పాలకొండు రాజశేఖర్ రెడ్డి,జంగీర్ భాష , రామయ్య, లక్ష్మయ్య, లక్ష్మినారాయణ,బిజివేముల చంద్రశేఖర్ రెడ్డి,అశోక్ కుమార్ రాజు,ప్రహ్లాద రెడ్డి,మాచుపల్లి కృష్ణ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, బ్రహ్మదండ శ్రీనివాసు, ఉపత్తి సుబ్బారెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి,వేలమకొండ సూర్య. తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుట్టా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన గార్మెంట్స్ యూనిట్ ను ప్రారంభించిన మాజీ పార్లమెంట్ సభ్యురాలు, బుట్టా రేణుక,బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం రోడ్డులో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గార్మెంట్స్ యూనిట్ను మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ, ఎమ్మిగనూరు పట్టణంలో గార్మెంట్స్ యూనిట్ను ఏర్పాటు చేయడం వెనుక ప్రధాన ఉద్దేశ్యం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం అని తెలిపారు. ఈ గార్మెంట్స్ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి లభించి వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆమె అన్నారు. ఇది కేవలం మొదటి అడుగే అని, భవిష్యత్తులో కూడా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను చేపట్టేందుకు సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్మెంట్స్ యూనిట్ మేనేజర్ ఉషా మేడం గారు,మహిళలు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అంబా భవాని అమ్మవారిని దర్శించుకున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, బుట్టా రేణుక,బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలోని గోనెగండ్ల రోడ్లో ఉన్న శ్రీ అంబా భవాని దేవాలయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారు,బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు భవాని దేవాలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని ఉగాది సందర్భంగా కర్నూల్ రోడ్ లో శ్రీశైలంకి వెళ్లే కన్నడి పాదయాత్ర భక్తులకు శ్రీ అంబా భవాని దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత భోజన కార్యక్రమంలో బుట్టా రేణుక గారు, బుట్టా శివ నీలకంఠ గారు భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించి సేవచేశారు. ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలంకి పాదయాత్రగా వెళ్లే భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో భక్తి, సేవా భావాలను పెంపొందిస్తాయని తెలిపారు. అలాగే భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరూ శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.


# గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు

**రాయచోటి ,మార్చి 13: (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని డీఆర్వో మధుసూదన్ రావు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిపై జిల్లా రెవెన్యూ అధికారి సమగ్ర సమీక్ష నిర్వహించారు. శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు జిల్లాలో పనిచేస్తున్న ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు, సివిల్ సప్లైస్ విభాగానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్లతో గ్యాస్ సిలిండర్ల సరఫరా, నిల్వలు, డెలివరీ విధానం వంటి అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు అవసరమైన సిలిండర్లు చిత్తూరు, కడప మరియు అనంతపురం డిపోల నుండి నిరంతరంగా సరఫరా అవుతున్నాయని తెలిపారు. గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

ప్రజలు తమ గ్యాస్ సిలిండర్లను సాధారణంగా ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా లేదా గ్యాస్ కంపెనీలకు సంబంధించిన ఆన్లైన్ యాప్లు మరియు ఇతర డిజిటల్ వేదికల ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసిన సిలిండర్లు సాధారణంగా మరుసటి రోజే వినియోగదారులకు డెలివరీ అవుతున్నాయని చెప్పారు. గ్యాస్ సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతున్నందున ప్రజలు అనవసరంగా ఒకేసారి ఎక్కువ సిలిండర్లు బుక్ చేసుకోవడం లేదా నిల్వ చేసుకోవడం అవసరం లేదని సూచించారు. ఇటీవల అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అమెరికా--ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఉన్నాయని పేర్కొంటూ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే విధంగా సోషల్ మీడియాలో కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని తెలిపారు. ఇటువంటి వార్తలకు ఎటువంటి ఆధారం లేదని స్పష్టం చేస్తూ, ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు. జిల్లా పరిపాలన గ్యాస్ సరఫరా వ్యవస్థపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు మరియు డిస్ట్రిబ్యూటర్లు కూడా ప్రజలకు సకాలంలో సిలిండర్లు అందించే విధంగా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిగా సాధారణ స్థితిలో కొనసాగుతోందని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పరిపాలన స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మకుండా, అవసరానికి అనుగుణంగా సాధారణంగా గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సి ఎస్ డి టి లు, ఆర్ ఐ బాలాజీ, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరాలయంలో హీరో రోషన్

**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి మార్చి 13**

శివయ్య దర్శనం మనస్సు కు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని సినీ నటుడు రోషన్ శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు. హీరో రోషన్ మీడియాతో మాట్లాడుతూ బ్యాండ్ మేళం సినిమా మార్చి 26 న శ్రీరామ నవమి సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని స్వామి అమ్మవారిని కోరుకున్నట్లు హీరో రోషన్ తెలిపారు

## కోతుల బావి శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న మాజీ పార్లమెంట్ సభ్యురాలు, బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలోని సంత మార్కెట్ సమీపంలో ఉన్న పురాతన కోతుల బావి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ, ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. పురాతన దేవాలయాల పరిరక్షణ మరియు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి భక్తాదులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమీక్షా సమావేశం నిర్వహించారు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఉప ముఖ్యమంత్రి బట్టి మాట్లాడుతూ రైతు సంక్షేమం పంట ఉత్పాదకత పెంపు, సాగునీటి వనరుల సమర్థ వినియోగం, ఆధునిక వ్యవసాయ విధానాల అమలు మరియు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు సంబధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్.. ఈ కారుపై రూ.1.50 లక్షల డిస్కౌంట్..

మీరు కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీకో మంచి డీల్ అందుబాటులో ఉంది. మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ కారుపై ఏకంగా రూ.1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. అయితే ఈ ఆఫర్ ఈ నెలాఖరు వరకే అందుబాటులో ఉంటుంది. ఆఫర్ వివరాలు తెలుసుకుందాం. మన దేశంలో మారుతీ సుజుకీ కార్లకు మంచి డిమాండ్ ఉంటుంది. వివిధ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. అలాగే భారీ అంచనాలతో 2023 లో భారత్‌లో మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీని లాంఛ్ చేసింది కంపెనీ. మహీంద్రా కంపెనీ వంటి ప్రముఖ ఎస్‌యూవీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ఈ కారును తీసుకొచ్చింది. అయితే ఆశించినంత స్పందన రాలేదు. దీంతో కస్టమర్లను తమవైపునకు తిప్పుకుని భారత్‌లో విక్రయాలు పెంచుకునేందుకు భారీ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించింది. ఏకంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ఐదు డోర్లతో అందుబాటులో ఉంది. ప్రస్తుతం మారుతీ సుజుకీ నెక్సా ప్రీమియం రిటైల్ నెట్ వర్క్ ద్వారా ఈ జిమ్నీ ఎస్‌యూవీ సేల్స్ నిర్వహిస్తోంది కంపెనీ. ఇన్వెంటరీని క్లియర్ చేసే ప్రయత్నంలో భాగంగా 2023లో తీసుకొచ్చిన మోడళ్లను 2024 మోడళ్ల కంటే ఎక్కువ డిస్కౌంట్లు అందిస్తోంది. జిమ్నీ 2024 మోడల్ పై రూ. 50 వేల క్యాష్ డిస్కౌంట్ ఇస్తోంది. అలాగే మరో రూ. 3 వేలు



కార్పొరేట్ డిస్కౌంట్ పొందవచ్చు. అలాగే 2023 లో తయారైన జిమ్నీ మోడళ్లపై గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. అయితే, వేరియంట్, ప్రాంతం, స్టాక్ లభ్యతను బట్టి ఈ ఆఫర్లలో తేడాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి. జెటా, ఆల్ఫా అనే రెండు వేరియంట్లలో లభించే మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ధర రూ. 12. 74 (ఎక్స్ షోరూమ్ ధర) నుంచి మొదలవుతోంది. రూ. 14. 79 లక్షల వరకు ఉంది. ఇండియాలో ఉత్పత్తి అవుతోన్న ఈ కారు దక్షిణాఫ్రికా, ఇండోనేషియా వంటి దేశాలకు ఎగుమతి చేస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ 1. 5 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తోంది. ఇందులో 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ఉంటుంది. 4 స్పీడ్ టార్క్ కన్వర్టర్ యూనిట్ ట్రాన్స్ మిషన్ తో లభిస్తోంది. ఇంజిన్ గరిష్ఠంగా 103 బీహెచ్‌పీ పవర్, 134 ఎన్ఎమ్ గరిష్ఠ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. లైఫ్ స్టైల్ ఎస్ యూవీ సెగ్మెంట్ లో మహీంద్రా థార్ వంటి వాటితో ఈ మారుతి సుజుకీ జిమ్నీ ఎస్ యూవీ పోటీ పడుతోంది. మహీంద్రా థార్ ప్రస్తుతం 3 డోర్ వేరియంట్ లో అందుబాటులో ఉంది. ఐదు-డోర్ల వేరియంట్ త్వరలో మార్కెట్లోకి రానుంది. జిమ్నీని విడుదల చేసినప్పటి నుంచి మారుతి సుజుకీ ఈ ఎస్‌యూవీ ధరల వ్యూహంపై విమర్శలను ఎదుర్కొంది. రిటైల్ సేల్స్ ను పెంచుకునే ప్రయత్నంలో మారుతి సుజుకీ జిమ్నీ మోడల్ లో థండర్ ఎడిషన్ ను కూడా విడుదల చేసింది.

# పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ



పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)

పత్తికొండ మండలం హోసూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025--26 సాజ బ్యాచ్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి క్రీస్తు శేషులు వాకిటి శ్రీనివాసులు కుమారుడు,వాకిటి రాహుల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాబోయే పరీక్షల కోసం అవసరమైన పెన్నులు, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. పరీక్షల్లో మంచి ఉన్నత మార్కులు సాధించాలని, పాఠశాల నుండి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందచేస్తామని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయనకిష్టన్న, రాఘవేంద్ర, సోమప్ప, గుడిసి జయరాముడు, బిజెపి బ్రహ్మయ్య, బోయ కేశవ నాయుడు, మనీ వర్ధన్ రెడ్డి, యువ స్పందన లక్ష్మన్న , రమేష్ , బాలువేని శివ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైల్వే నుంచి రూ.957 కోట్ల ఆర్డర్.. ఏడాదిలో లక్షకు రూ.4 లక్షలు!



రైల్వే శాఖ నుంచి రూ.957 కోట్ల కొత్త ఆర్డర్ అందుకున్నట్లు వెల్లడించిన క్రమంలో ఈ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. ఒక్కరోజే దాదాపు 10 శాతం మేర పెరిగి సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. అలాగే ఏడాదిలోనే లక్షను రూ.4 లక్షలు చేసింది. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. షేర్లు గురువారం నాటి ట్రేడింగ్‌లో అదరగొట్టాయి. రైల్వే శాఖ నుంచి రూ.956.8 కోట్లు విలువైన కొత్త ఆర్డర్ అందుకున్నట్లు కంపెనీ ప్రకటించిన క్రమంలో ఈ స్టాక్ దూసుకెళ్లింది. గురువారం నాటి ట్రేడింగ్ ఇంట్రా డేలో చూసుకుంటే ఈ స్టాక్ ధర ఒక దశలో 9.5 శాతం మేర పెరిగి రూ. 398 స్థాయిని తాకింది.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ స్థాయి కూడా ఇదే కావడం గమనార్హం. అయితే, మార్కెట్ ముగిసే సమయానికి లాభాల స్వీకరణతో కాస్త తగ్గి రూ.370 వద్ద స్థిరపడింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.14,930 కోట్లుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 368గా ఉంది. స్టాక్ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం.. జుపిటర్ వ్యాగన్ లిమిటెడ్ కంపెనీ రైల్వే శాఖకు 2,237 వ్యాగన్‌లు తయారు చేసి సరఫరా చేసేందుకు డీల్ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 956.87 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది.

ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06,595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి. గత ఏడాది కాలంలో చూసుకుంటే 272 శాతం మేర పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. గత ఏడాది క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే.. ఇప్పుడు వాటి వులువ రూ. 3.72 లక్షలు అవుతుంది. అలాగే గత ఐదేళ్లలో చూసుకుంటే దాదాపు 600 శాతం రిటర్నులు ఇచ్చింది.

అంటే 5 ఏళ్ల క్రితం రూ.1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు వాటి విలువ రూ. 7 లక్షలు అవుతుంది. మరోవైపు.. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్ తో కూడుకుని ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు అన్ని తెలుసుకుని, నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

**జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది. ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06, 595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూష నల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి.**

# గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణం లోకాంప్లెక్స్ రూమ్ లకు బహిరంగ వేలాలు..ఈవో ఆర్ డి నరసింహులు

.ప్రభుత్వ నిర్ణీత ధర చెల్లించి వేలాల్లో పాల్గొనవచ్చు

పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)



పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్సులో గల గదులకు (ముందస్తు అద్దె ప్రాతిపదికన) బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి డి.నరసింహులు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆసక్తి గల వ్యాపారస్తులు మరియు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 85 గదుల ఉండగా ఇందులో (పాతవి కాంప్లెక్స్: 80, కొత్త కాంప్లెక్స్: 05) ఉన్నాయన్నారు. ఈ రూములకు ఈనెల 17 (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణం లో బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేళలో పాల్గొనేవారు ముఖ్యమైన నియమ నిబంధనలు ధరఖాస్తు/డిపాజిట్ వేలం పాటలో పాల్గొనే వారు ఒక సంవత్సరం అద్దెకు సమానమైన మొత్తాన్ని ముందుగా డిపాజిట్ చేయవలసి ఉంటుందన్నారు. ప్రారంభ ధర ప్రభుత్వ నిబంధనల ప్రకారం. నిర్ణయించిన కనీస ధర నుండి వేలం ప్రారంభమవుతుందన్నారు. వేలంలో పాల్గొనేవారు తమ ఆధార్ కార్డు (ఒరిజినల్ జిరాక్స్) మరియు పాస్పోర్ట్ అవసరమైన ధ్రువపత్రాలు సైజు ఫోటో వెంట తీసుకురావాలన్నారు. వేలం పాటను ఖరారు చేసే విషయంలో లేదా అనివార్య కారణాల వల్ల రద్దు చేసే విషయంలో గ్రామపంచాయతీ అధికారుల నిర్ణయమే అంతిమమైనదన్నారు. వ్యాపార రీత్యా అభివృద్ధి చెందాలనుకునే వారు ఈ వేలం పాటలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పనివేళల్లో పత్తికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరన్నారు.

# రైతులు సుభిక్షంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

ఉప్పర్లపల్లె సహకార సంఘం అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ రాయల్.

తుగ్గలి: ఉదయం న్యూస్:



రైతులు సుభిక్షంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఉపర్ల పల్లె సహకార సంఘం అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ రాయల్ తెలియజేశారు.సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద మూడో విడతలో అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఉప్పర్లపల్లె సింగల్ విండో అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ అన్నారు.శుక్రవారం ఉప్పర్లపల్లి గ్రామంలో ఈ పథకాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ఈ పథకం కింద లబ్ధి పొందారున్నారు.అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం రైతుల ఆర్థిక స్థిరత్వానికి,వ్యవసాయ రంగ బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు.రైతులు పంటలు వేసేనాటికి అవసరమైన పెట్టుబడి సాయం అందించడం ద్వారా అన్నదాతల క్షేమం,సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.రైతులకు రుణభారం లేకుండా చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించడంలోనూ ప్రభుత్వం కీలకంగా వ్యవహరిస్తోందని వివరించారు.వ్యవసాయ యోగ్యమైన సొంత భూమి కలిగి ఉన్న రైతు కుటుంబాలకు (భూ విస్తీర్ణంతో సంబంధం లేకుండా ) మరియు అటవీ హక్కుల గుర్తింపు భూములు సాగు చేస్తున్న రైతు కుటుంబానికి పెట్టుబడి సాయంగా సంవత్సరానికి మూడు విడతలుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ.14,000 చొప్పున మొత్తంగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ. 20,000 చొప్పున ఆర్థిక మద్దతు కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీలా మనోహర్,విద్య కమిటీ చైర్మన్ కంబగిరి,వ్యవసాయ సిబ్బంది వెంకటేష్,టిడిపి నాయకులు కార్యకర్తలు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న ప్యారెట్ ఫీవర్.. లక్షణాలు ఏంటంటే?

ఇప్పుడు ఈ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. యూరప్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ పేరు చెబితేనే అక్కడివారు గజగజ వణికిపోతున్నారు. ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా ఇప్పటివరకు యూరప్ దేశాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకీ అసలు ఈ ప్యారెట్ ఫీవర్ అంటే ఏంటి. దాని లక్షణాలు ఎలా ఉంటాయి. అది ఎలా వ్యాప్తి చెందుతుంది అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. కరోనా మహమ్మారి కొన్నేళ్లుగా ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈ కొవిడ్ వైరస్ ధాటికి అతలాకుతలం అయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో వ్యాధి భయభ్రాంతులకు గురి చేస్తోంది. ప్యారెట్ ఫీవర్ అనే వ్యాధి ప్రస్తుతం యూరప్ దేశాలకు చుక్కలు చూపిస్తోంది. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వ్యాప్తి చెందే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా యూరప్ దేశాల్లో ఇప్పటివరకు మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య కూడా భారీగా పెరుగుతుండటంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపాటుకు గురవుతున్నాయి. ఐరోపా దేశాలైన ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ-డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాధి వ్యాప్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. క్లామిడియా పిట్టాసి అనే బ్యాక్టీరియా వల్ల పిట్టకోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ పిట్టకోసిస్ వ్యాధినే ప్యారెట్ ఫీవర్‌గా పిలుస్తున్నారు. పౌల్ట్రీ, అడవి, పెంపుడు పక్షుల వల్ల ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి చెందుతుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షుల్లో వ్యాధి లక్షణాలు కనిపించకపోయినప్పటికీ ఈ ప్యారెట్ ఫీవర్ సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి యూరోపియన్ దేశాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. గత 5 ఏళ్లుగా యూరప్ దేశాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు ఆయా దేశాల్లో లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ కేసుల కంటే నిజానికి ఈ సంఖ్య మరింత



ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం రంగంలోకి దిగింది. ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన పక్షులు స్రవించే వ్యర్థాలతోపాటు వాటి నుంచి వచ్చే ధూళి కణాలను పీల్చడం వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా పక్షులు కరవడం వల్ల కూడా నేరుగా మానవులకు ఈ ప్యారెట్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ ప్యారెట్ ఫీవర్ సోకిన జంతువులను తినడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఇక మనుషులకు సోకిన తర్వాత ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందడం సాధ్యమే అయిన ప్పటికీ.. ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖ లాలు లేవని పలు అధ్యయ నాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన వారికి వ్యాధి లక్షణాలు సాధారణం గానే కనిపిస్తాయి. అయితే 5 రోజుల నుంచి 14 రోజుల తర్వాతే ఈ లక్షణాలు బయటికి వస్తాయి. తల, కండ రాల నొప్పి, పొడి దగ్గు, జ్వరం, చలిగా ఉండ టం వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్లు వెల్లడించారు. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ చికిత్సలో యాంటీ బయాటిక్స్ సమర్థవంతంగా పనిచేస్తా యని గుర్తించారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా మరణించడం చాలా అరుదు అని చెబుతున్న ప్పటికీ.. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.


# మోదీ మహిళా దినోత్సవ కానుక



దేశీయ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ సహ-వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తికి మరో అరుదైన అవకాశం దక్కింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్‌గా.. రచయిత గా తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్నారు సుధా మూర్తి. తాజాగా, పెద్దల సభకు ఆమెను నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా తెలియజేశారు. తన కుమార్తె అక్షతామూర్తి మూడు నెలల పాపగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల వద్ద ఉంచాల్సి వచ్చింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సుధామూర్తి నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్టు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రధాని తెలియజేశారు. సుధామూర్తిపై ఈ సంద ర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవ, విద్యలో ఆమె చేసిన సేవలను మోదీ కొనియాడారు. 'సుధామూర్తిని రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేశారనే వార్త చెప్పడానికి సంతోషిస్తున్నాను.. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనది.. స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభలో ఉండటం మన 'నారీ శక్తికి శక్తివంతమైన నిదర్శనం.. . దేశ సమర్థతని, మహిళల శక్తిని పెంచాలన్న మా లక్ష్యానికి ఇదో గొప్ప ఉదాహరణ' అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇక, ఇన్ఫోసిస్ ఎదుగుదలలో సుధామూర్తి శ్రమ ఎంతగానో ఉంది. ఆ సంస్థకు ఛైర్మన్ హోదాలోనూ పనిచేశారు. ప్రస్తుతం 83.92 బిలియన్ డాలర్ల విలువ కలిగిన స్థాయికి చేరిన ఇన్ఫోసిస్ ప్రారంభంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నట్లు, దాని కోసం అనేక త్యాగాలను చేయాల్సి వచ్చినట్లు సుధామూర్తి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కుమార్తె అక్షతా మూర్తిని మూడు నెలల చంటిబిడ్డను తమ తల్లిందండ్రుల దగ్గర వదిలిపెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. ఒక కంపెనీ స్థాపించినప్పుడు.. ఎదురయ్యే కష్టమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని సుధామూర్తి చెప్పారు. పిల్లల పెంపకం విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక సందర్భంలో సూచించారు. 'ఎవరి కలలు వారివే. తల్లిదండ్రులు తమ కలలను పిల్లల మీద రుద్దకూడదు. పిల్లలు ప్రతి ఒక్కరికీ తమకంటూ కొన్ని ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు ఉంటాయి. వాటిని తల్లిదండ్రులు గౌరవించాలి.. వ్యక్తి గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని గుర్తించడానికి డబ్బు ప్రామాణికం కాదు. క్లాసులోని పిల్లల్లో కొందరు ఎక్కువ డబ్బు ఉన్న ఇంటి వాళ్లు ఉంటారు. కొందరు తక్కువ డబ్బు ఉన్న వాళ్లు ఉంటారు. అందరితో ఒకేరకంగా స్నేహంగా మెలగాలని పిల్లలకు నేర్పించాలి' అని చెబుతారు సుధామూర్తి.

# విమానం గాల్లో ఉండగా ఊడిపోయిన టైరు..

అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే దాని టైరు ఊడిపడిపోయింది. ఈ సమయంలో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం అమెరికాలోని జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విమానం గాల్లో ఉండగా.. దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. అమెరికాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం బోయింగ్ 777-200 శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్‌లోని టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడటంతో వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి




గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గమనించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించారు. లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి చేర్చినట్టు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయానికి విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ డిజైన్ చేశారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ అధికార ప్రతినిధి డౌగ్ యాకేల్ మాట్లాడుతూ.. 'విమానం బయలుదేరిన కొద్దిసేపటికే ఎడమ వైపు మెయిన్ ల్యాండింగ్ గేర్ వద్ద ఉన్న ఆరు టైర్లలో ఒకటి విడిపోయి, పార్కింగ్ స్థలంలో కారుపై పడింది... దాని వెనుక కిటికీ పగలడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఆపై సమీపంలోని కంచెను తాకింది.. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు' అని తెలిపారు.

## తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం లతో మర్యాదపూర్వకంగా కలిసి తనయుడి వివాహానికి ఆహ్వానించిన టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకటరెడ్డి

**ఉదయం న్యూస్ ప్రతినిధి నందికొట్కూర్ మార్చి 13:**





హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మరియు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి, ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్ లోని జె ర్ సి కన్వెన్షన్‌లో జరగనున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల తనయుడు యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి మరియు అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి కుమార్తె డా. సనాతని గార్ల వివాహ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి అందజేశారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ.. రేణిగుంట వామపక్షాలు నిరసనబిరాస్తారోకో!...

**ఉదయం న్యూస్ ప్రతినిధిరేణిగుంట ప్రతినిధి మార్చి 13.**



ఇరాన్ పై అమెరికాబి ఇజ్రాయిల్ యుద్ధం ఉన్మాదాన్ని ఆపాలి.. ప్రపంచ శాంతిని నెలకొల్పాలని రేణిగుంట వామపక్షాలు సిపిఐబి సిపిఎం పార్టీలు కలిసి రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం పెట్రోల్‌బి డీజిల్‌బి వంట గ్యాస్ కొరతను నివారించాలి.. ప్రజల పై భారం మోపే నిత్య సరుకుల ధరలను తగ్గించాలని అంబేద్కర్ సర్కిల్ రోడ్డుపైన వాహనాలు ఆపి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నేత వైయస్ మనీ, సిపిఎం నేత కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ.. ఇరాన్ పైన అమెరికాబి ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం దుర్మార్గం అని ఖండించారు. యుద్ధాలు కారణంగా చూపి భారతదేశం ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు పైన పెనుభారం మోపబడుతున్నదని అన్నారు. ప్రజల నిత్యవసర సరుకులు నూనె, పప్పు దినుసులు పైన భారాలు మోపడం, వంట గ్యాస్ పైన 65 రూ. వాణిజ్య గ్యాస్ పైన 115 రూ. భారం మోపడం ఏమిటి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ప్రశ్నించారు. రష్యా దేశం నుండి ఇంధనం ఆయిల్ భారతదేశానికి కావలసినంత ఇస్తామని ఆ దేశ అధ్యక్షుడు ప్రకటిస్తే.. మన దేశ ప్రధాని మోడీ నోరు మెదపక పోగా, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను బ్రతిమిలాడి రష్యా నుండి భారత్ కు ఇంధనం ఆయిల్ వంటి ముడి సరుకు తెచ్చుకోవడానికి 30 రోజులు తో కూడిన షరతులు ఆంక్షలు ఏంటని,భారతదేశ ప్రతిష్టను దిగజార్చి .. అలీన విదేశాంగ విధానంను దేశ సార్వభౌమాధికారం ను దెబ్బతీసింది మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రమే అని,యుద్ధాల సాకుతో భారత ప్రజలపైనా.. రైతాంగం పైన బారాలు మోపి నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీ ఈ భారత దేశానికి పట్టిన చీడ పురుగు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వైయస్ మనీ, మురళి, రజాక్, అమ్ములు, దాము, సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, ఎంపిటిసి రాజేశ్వరి, ఈశ్వరమ్మ, వెంకటరమణ, దిలీప్ భాషా, సెల్వరాజ్, దీప, మహాలక్ష్మమ్మ, సులోచన, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## "పిఎం కిసాన్ భేష్....

**ఉదయం న్యూస్ ప్రతినిధి రేణిగుంట మార్చి 13.**




పిఎం కిసాన్ ప్రోగ్రాంలో పాల్గొన్న వెంకటాపురం గ్రామం రైతులు పిఎం కిసాన్ ప్రోగ్రాం చాలా మంచిది రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది దానితో పాటు రైతులకు సబ్సిడీ యూరియాలు సబ్సిడీలు పరికరాలు ఇవ్వాలని చెప్పి చిన్న సెనగ రైతుల సంఘం నాయకులు వెంకటాద్రి యాదవ్ డిమాండ్ చేశారు.రైతులు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలను రైతులు పని సంధానం చేస్తే రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అలాగే సరి అయిన సమయానికి యూరియా అందజేయాలని చెప్పి వచ్చే వరి నాట్లు సమయానికి అంతా యూరియా రైతులకు అందుబాటులో తేవాలని చెప్పి తెలియజేశారు అంతేకాకుండా భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ అన్నదాతగా ఉండాలి రైతులు కన్నీరు పెడితే దేశానికి మంచిది కాదు రాష్ట్రానికి మంచిది కాదు రైతులు రెవెన్యూ ఆఫీసులు చుట్టూ తిరిగి అలసిపోయి ఉండరు విసిగిపోయిండారు ఎన్నిసార్లు తిరిగినా ఒకే సమాధానం చెబుతున్నారు పాసుబుక్ ఇవ్వమంటే అనేక మెలికలు పెట్టి రైతులను కాలా తిప్పుకుంటున్నారు దీనిపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి ఇబ్బంది పెడుతున్న అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని చెప్పిన రైతుల సంఘం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో పేరూరు సుబ్రహ్మణ్యం రెడ్డి బుక్ చేయాలి మాధవరెడ్డి కుడితే నాగరాజ్ యాదవ్ గ్రామంలో ఉన్న రైతులు పాల్గొన్నారు

**కానీ సబ్సిడీలు, ఉపాధి హామీ అనుసంధానం తప్పనిసరి!"...**

**రైతుల సంఘం నాయకుడు వెంకటాద్రి యాదవ్ డిమాండ్..**

**"అన్నదాత కన్నీరు పెడితే దేశానికి ముప్పు...**

**రెవెన్యూ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం"....**

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఉదయం న్యూస్ ప్రతినిధి నందికొట్కూరు మార్చి 13:**



ఆంధ్ర రాష్ట్రంలో కూటమి సర్కార్ అన్నదాతలకు ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ కిసాన్ యోజన పథకం కింద మూడో విడత నిధులు విడుదలలో భాగంగా శుక్రవారం నందికొట్కూరు మండలంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రైతన్న మీకోసం 2025-26 సంవత్సరానికి మూడో విడతను అగ్రికల్చర్ ఆఫీస్ ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్ భవనంలో లో మండలంలోని రైతులతో కలిసి లైవ్ లో టీవీ చూస్తూ ముఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ నాయకులు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, ఎడి గిరీష్, ఏవో షేక్ షా వలి,సొసైటీ చైర్మన్లు, బ్రాహ్మణ కొట్టుకూరు మద్దూరు సర్వోత్తమ రెడ్డి, ముర్తుజావలి, మండల రైతుల సమక్షంలో అన్నదాత సుఖీభవ, మరియు పిఎం కిసాన్ మెగా చెక్కును కూటమి నాయకుల సమక్షంలో విడుదల చేశారు. వారు మాట్లాడుతూ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం రైతన్నలకు 'అన్నదాత సుఖీభవ' నిధులు జమ చేయనుంది. 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ 3.0'లో భాగంగా రైతులకు శుక్రవారం ఆర్థిక సాయాన్ని విడుదల చేయనుంది. మూడవ విడతగా 46.85 లక్షల మందికి కేంద్ర, రాష్ట్ర వాటా కలిపి ఒక్కో రైతు అకౌంట్‌లో రూ.6,000 జమ చేయనుంది. మూడో విడతగా రూ.2,676 కోట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్నాయి. ఇందులో రాష్ట్ర వాటా రూ.1,874 కోట్లు. ఇప్పటికే రెండు విడతల కలిపి రూ.14 వేలను ప్రభుత్వం అందించింది. శుక్రవారం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రైతులకు ఇచ్చిన హామీ ఏడాదికి రూ.20 వేల సాయం పూర్తవుతుంది.

# దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలి!



కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి.



**ఉదయం న్యూస్ ప్రతినిధి**

మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం , మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులకు నిధులు మంజూరు చేసే కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు మండల కూటం నాయకులు ఘనస్వాగతం పలుకుతూ పూలమాలలు వేశారు. ఇదే రోజు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పుట్టినరోజు కావడంతో నాయకులు అభిమానంతో ఎమ్మెల్యే చేత కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల తహసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని, అది గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు రంజాన్, ఉగాది పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని పీఎం కిసాన్ ద్వారా 2000 రూపాయలను, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 4000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తున్నందుకు రైతులు సంతోషించాల్సిన విషయమని తెలియజేశారు. అనంతరం మండల స్థాయి నాయకులు, మండల స్థాయి అధికారులు వారి వారి ప్రసంగాలను వినిపించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సి బెళగల్ మండలానికి గత 40 సంవత్సరాలుగా రోడ్లు అద్వాన స్థితిలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మండలంలోని పలు గ్రామాలకు ఎన్నో సిసి రోడ్లను, బీటీ రోడ్లను వేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని తెలియజేశారు. అభివృద్ధిలో కూటం ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని , రైతుల సంక్షేమం కోరుకునే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని మండల రైతులకు సూచించారు. ఎన్నికల చెప్పిన విధంగా రైతులకు 20వేల రూపాయలు వాటిని మూడు విడతలగా విడుదల చేయగా. రెండు విడతలు ఇప్పటికే రైతుల ఖాతాలో జమ కాగా మూడో విడతగా కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం 4000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పతంలో ముందుకు సాగాలంటే రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి సహకరించాలని తెలియజేశారు. అనంతరం కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించిన రైతులు 35052 మంది రైతులకు గాను 19 కోట్ల 72 లక్షల రూపాయల చెక్కును మండల స్థాయి అధికారులతో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు గూడూర్ సి. బెళగల్, కర్నూల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, బెలగల్ సింగల్ విండ అధ్యక్షులు చిన్న తిమ్మప్ప,కర్నూల్ వ్యవసాయ

సహాయ సంచాలకులు ఎన్ సాల్ రెడ్డి, సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీవర్ధన్ రెడ్డి,గూడూరు మండల వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి, కర్నూల్ మండల వ్యవసాయ అధికారి రూపాష్ , కోడుమూరు మండల వ్యవసాయ అధికారి ఎన్ రవి ప్రకాష్ గౌడ్ ,సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాణెమ్మ, బెలగల్ ఎంపిటిసి సభ్యులు ఈడిగ ఈరన్న గౌడ్, ధనుంజయ, పోలకల్ అమర్నాథ్ తెలుగు యువత కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ, కోడుమూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎల్లప్ప , మరియు మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి.**

**ఉదయం న్యూస్ సి. బెళగల్ మార్చి 13**





రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగామండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం , మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులకు నిధులు మంజూరు చేసే కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే కు మండల కూటమి నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలుకుతూ పూలమాలలు వేశారు. ఇదే రోజు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పుట్టినరోజు కావడంతో నాయకులు అభిమానంతో ఎమ్మెల్యే చేత కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల తహసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని, అది గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు రంజాన్, ఉగాది పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని పీఎం కిసాన్ ద్వారా 2000 రూపాయలను, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 4000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తున్నందుకు రైతులు సంతోషించాల్సిన విషయమని తెలియజేశారు. అనంతరం మండల స్థాయి నాయకులు, మండల స్థాయి అధికారులు వారి వారి ప్రసంగాలను వినిపించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సి బెళగల్ మండలానికి గత 40 సంవత్సరాలుగా రోడ్లు అద్వాన స్థితిలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మండలంలోని పలు గ్రామాలకు ఎన్నో సిసి రోడ్లను, బీటీ రోడ్లను వేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని తెలియజేశారు. అభివృద్ధిలో కూటం ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని , రైతుల సంక్షేమం కోరుకునే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని మండల రైతులకు సూచించారు. ఎన్నికల చెప్పిన విధంగా రైతులకు 20వేల రూపాయలు వాటిని మూడు విడతలగా విడుదల చేయగా. రెండు విడతలు ఇప్పటికే రైతుల ఖాతాలో జమ కాగా మూడో విడతగా కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం 4000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పతంలో ముందుకు సాగాలంటే రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి సహకరించాలని తెలియజేశారు. అనంతరం కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించిన రైతులు 35052 మంది రైతులకు గాను 19 కోట్ల 72 లక్షల రూపాయల చెక్కును మండల స్థాయి అధికారులతో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు గూడూర్ సి. బెళగల్, కర్నూల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, బెలగల్ సింగల్ విండ అధ్యక్షులు చిన్న తిమ్మప్ప,కర్నూల్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ సాల్ రెడ్డి, సాంకేతిక వ్యవసాయ అధికారి శ్రీవర్ధన్ రెడ్డి,గూడూరు మండల వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి, కర్నూల్ మండల వ్యవసాయ అధికారి రూపాష్ , కోడుమూరు మండల వ్యవసాయ అధికారి ఎన్ రవి ప్రకాష్ గౌడ్ ,సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాణెమ్మ, బెలగల్ ఎంపిటిసి సభ్యులు ఈడిగ ఈరన్న గౌడ్, ధనుంజయ, పోలకల్ అమర్నాథ్ తెలుగు యువత కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షులు కొత్తకోట హరికృష్ణ, కోడుమూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎల్లప్ప , మరియు మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ



**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు, మార్చి 13:-ఉదయం న్యూస్ ప్రతినిధి**


సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు..ఈరోజు మనం 1414లో జన్మించిన మొల్లమాంబ గారి జయంతి వేడుకలు జరుపుకుంటున్నాం అన్నారు. ఆ కాలంలోనే ఆమె సంస్కృతాన్ని అభ్యసించారన్నారు. అది చాలా కష్టమైన భాష అయినప్పటికీ, అటువంటి సమయంలోనే ఆమె సంస్కృతం నుండి తెలుగులోకి రామాయణాన్ని అనువదించారన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో మహిళా అక్షరాస్యత రేటు కేవలం 35% - 36% మాత్రమే ఉందన్నారు. కానీ 650 ఏళ్ల క్రితమే ఆమె అంత బాగా చదువుకుని రామాయణాన్ని అనువదించారన్నారు. ఆమె ధర్మం, భక్తి, నీతి వంటి అంశాలపై దృష్టి సారించారన్నారు. ఒక కవిగానే కాకుండా, ఆ కాలంలోని సామాజిక సమస్యల పైన కూడా ఆమె ఎంతో రాశారన్నారు. మహిళ మరియు పురుషులు ఇద్దరికీ అన్ని రంగాల్లో రాజకీయ, సామాజిక, విద్యా లేదా ఉద్యోగ రంగాలైనా---సమానమైన హక్కులు ఉండాలన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చాలా పురోగతి ఉందని, ఇంకా చాలా సాధించాల్సి ఉందన్నారు. గతంలో మన జిల్లాలో మహిళా అక్షరాస్యత రేటు కేవలం 35%-36% మాత్రమే ఉండేది, కానీ ఇప్పుడు 6వ తరగతి వరకు చూస్తే అబ్బాయిలు మరియు అమ్మాయిల సంఖ్య దాదాపు సమానంగా ఉందన్నారు. అయితే, 10వ తరగతికి వచ్చేసరికి ఈ సంఖ్య మళ్ళీ తగ్గిపోతుందన్నారు. 10వ తరగతిలో దాదాపు 60 మంది అబ్బాయిలు ఉంటే, కేవలం 40 మంది అమ్మాయిలే కనిపిస్తున్నారన్నారు. పై తరగతులకు వెళ్లేకొద్దీ ఈ శాతం ఇంకా తగ్గుతోందన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారికి వారి తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛ మరియు అందించిన మద్దతుకు గాను 650 సంవత్సరాల తర్వాత కూడా మనం ఆమె పేరును గుర్తుంచుకుంటున్నామన్నారు. అలాగే, మీ ఇంట్లో ఉన్న అమ్మాయిలకు మీరు మద్దతు ఇస్తే, ఖచ్చితంగా రాబోయే 50 లేదా 100 సంవత్సరాలలో మీ కూతురి పేరును లోకం గుర్తుంచుకుంటుందన్నారు. ఇక్కడ హాజరైన చాలా మంది నాయకులు మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతున్నారని, సంబంధిత అంశం గురించి ఖచ్చితంగా పరిశీలించి, కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, కుమ్మర/శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి వెంకటేశ్వర్లు, కుమ్మర/శాలివాహన సంఘం నాయకులు ఇతర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పొరపాటు కామెంట్స్

**మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు**

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స్ వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి– మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.




## త్రిష, విజయ్‌లది వ్యక్తిగత
# వ్యవహారం



తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకోచ్చింది.

# సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్



ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మి సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ




## ది ప్యారడైజ్‌లో ఆయా
# షేర్ సాంగ్ పాపులర్

**మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్**

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన

# ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో
## కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్



ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకురుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఏకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఉండటం గమనార్హం. గతంలోనే హోంబలే సంస్థ ప్రభాస్‌తో మూడు సినిమాల భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'సలార్ 2' కాకుండా, మిగిలిన రెండు చిత్రాల్లో ఒకటి దిన్‌జిత్ దర్శకత్వంలో ఉండే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. విలక్షణమైన థ్రిల్లర్లను తెరకెక్కించడంలో దిన్‌జిత్ సిద్ధహస్తుడు కావడంతో, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఒక సరికొత్త తరహా కథను ఆయన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849.  RNI Aptel2015/62159.